పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## తారు రేటు పెరగడం వల్లే ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మతు పనుల జాప్యం

**లింగపాలెం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందర రావు**

**ఏలూరు మే 21 పెన్‌పవర్ :** తారు రేటే పెరగడం వల్లే రోడ్ల మరమ్మతు పనులలో జాప్యం జరిగిందని లింగపాలెం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందర రావుతెలిపారు. 18వ తేదిన శిధిల రహదారితో ఇక్కట్ల అనే వార్తకు ఆయన స్పందించారు.ఏలూరు నుండి మెడిశెట్టి వారి పాలెం వెళ్లే ప్రధాన రహదారి, రోడ్లు భవనాల శాఖ పరిధిలోని ధర్మాజీగూడెం మఠం గూడెం సమీపంలో దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరయ్యాయని, సుమారు రూ. 1.50 నిధులతో పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. తారురేటు రూ. 46 వేల నుండి 96 వేలకు పెరగటం కారణంగా గుత్తేదారులు చేపట్టడానికి ప్రధాన కారణమని తెలిపారు.



# ఉపాధి ఉపాధి కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించిన వైద్యాధికారులు డా. తిరన్, డా. నిఖిత





**గోకవరం పెన్ పవర్ మే 21:--** ఎండ తీవ్రంగా ఉన్నందున ఉపాధి కూలీలు మీ పని ప్రదేశంలో సరైన జాగ్రత్తలు పాటించాలని గోకవరం మండలం జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డా. తిరన్, డా. నిఖితలు కోరారు. మండలంలోని ఉపాధి హామీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రదేశాలలో వైద్య సిబ్బంది వడదెబ్బ లక్షణాలు -తీసుకోవలసిన జాగ్రత్తలు కోసం అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఓ.ఆర్.ఎస్ తయారుచేయు విధానం గురించి డిమాన్ స్ట్రేషన్ చేసి చూపించారు. గోకవరం మండలము లోని వీరలంకపల్లిలో ఉపాధి హామీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిబ్బందికి వైద్య సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు. మే నెలాఖరు వరకు ఎండలు ఎక్కువగా ఉంటాయని అధిక వేడి గాలులు వలన వడదెబ్బ తగలకుండా గొడుగు టోపీ తప్పనిసరి అని తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగాలని, లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించాలని ఖాళీ కడుపు తో ఎండలో తిరగరాదని, తలనొప్పి తలతిరుగుట అలసట అనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, టీ, కాఫీ, కూల్డ్రింక్స్ ఎక్కువ తాగొద్దని వడదెబ్బలక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించాలని సమీపంలో నున్న ప్రభుత్వ ఆసుపత్రికెళ్లాలని తెలిపారు. అనంతరం ఓ. ఆర్. ఎస్ ను ఏవిధంగా తయారు చేసుకోవాలనేది ప్రదర్శించి చూపారు. అందరికీ ఓ. ఆర్. ఎస్ పాకెట్స్ పంచి పెట్టారు. ఈ రోజు కార్యక్రమం లో వైద్యసిబ్బంది ఎమ్. ఎల్. హెచ్. పి. అరుణ, హెల్త్ అసిస్టెంట్ లు పవన్, రమణ టి. బి సూపర్వైజర్ శ్రీనివాస్ ఆశాలు మరియు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.



## మండలంలో స్వచ్ఛా ఆంధ్ర ఆశయం నెరవేరేనా !




**అవగాహనపై అధికారులు చేసే ప్రయత్నాలు విఫలం**

**రోడ్లపై చెత్త వేసే వారిపై చర్యలేవి..?**

**సీతానగరం, పెన్ పవర్ మే:21:**మండలంలోని స్వచ్ఛ ఆంధ్ర ఆశయం నెరవేరేనా అన్న అనుమానలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి శనివారం ప్రభుత్వ సూచన మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలని అరణ్య నిర్వచనం గా మిగులుతున్నాయి. సుమారు రెండు మూడు రోజులకు చెత్త కుప్పలు పంచాయతీ ట్రాక్టర్ తో 2 లేదా 3రోజులకు తొలగిస్తుంటారు. తొలగించిన మరో గంటలో పూర్తిస్థాయిలో ఆ ప్రాంతంలో చెత్త పేరుకు పోతుంది. గతంలో పారిశుద్ధ్య కార్మికులు విజిల్ వేసి ఇండ్లలోని చెత్త సేకరించి తీసుకొని వెళ్లేవారు. ఏ కారణం చేతనో దాదాపు మండల పరిధిలో ఎక్కడ చెత్త సేకరణ కార్యక్రమం జరుగుతున్నట్లు కనిపించడం లేదు. ప్రజల్లో అవగాహన లోపం అధికారులకు సూచనలు బేకతారు చేయడంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి పంచాయతీలో చెత్త నుండి సంపద కేంద్రాలు నిర్మించారు. అయితే ఆశించినంత మేర సంపద సృష్టి జరగడం లేదనే చెప్పాలి. ప్రజలను పూర్తి అవగాహన పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాని పరిస్థితుల్లో స్వచ్ఛ ఆంధ్ర ఆశయ సాధన జరుగుతుంది అనే మాట అబద్ధం అని చెప్పాలి. ప్రభుత్వ సూచనలు అధికారుల శ్రమ ఫలితం లేని చర్యలుగా ఉంటు న్నాయి. లక్షలు నిధులు వెచ్చించి సంపద సృష్టి కేంద్రాల కలిగే ప్రయోజనం కూడా కనిష్ట స్థాయిలోనే ఉంది. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని ఉపయోగించవద్దని నిత్యం పంచాయతీ వాహనాలు మైకుల ద్వారా హోరెత్తిస్తున్న ఎలాంటి ప్రయోజనం లేకపోతుంది. చెత్తలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు దర్శనం ఇవ్వడం ప్రజల నిర్లక్ష్యమా అధికారుల ఆలసత్వము అర్థం కాని పరిస్థితి ప్రజలు స్వచ్ఛందంగా అధికారులకు సహకరించని పరిస్థితిలో స్వచ్ఛ్ ఆంధ్ర సాధన ఎండమావిగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీలో ఉన్న ట్రాక్టర్లు రోజు అన్ని వీధుల్లో చెత్తను తీసుకువెళ్లే అవకాశం ఉండదు ఈలోపు టన్నులకొద్దీ చెత్త పేరుకుపోతుంది. ప్రజలకు వీధుల్లో చెత్త వెయ్యవద్దని స్పష్టమైన ఆదేశాలు అందించి అవసరమైతే జరిమాణాలు వేస్తామని హెచ్చరించైనా సింగవరం గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ సమీపంలో చెత్త వేయకుండా పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛందరలో స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికే స్వచ్ఛ పథం




-భీమడోలు ఎంపిడిఓ సి. హెచ్. పద్మావతి

**ఏలూరు మే 21 పెన్‌పవర్ :** గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలనే సంకల్పంతో ప్రతి బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భీమడోలు ఎంపిడిఓ సి. హెచ్. పద్మావతి చెప్పారు. భీమడోలు మండలం పొలసానిపల్లిలో గ్రామంలో బుధవారం జరిగిన స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. భీమడోలు సెంటర్ నుండి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు చేపట్టిన పనులను భీమడోలు ఎం.పి.పితో కలసి ఎం.డి.వో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎం.డివో మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలను ఎం.డి.వో కార్యదర్శులను ఆదేశించారు. భీమడోలు నుండి పొలసానివెళ్లే రోడ్డును శుభ్రం చేయించారు. ప్రతి బుధవారం గ్రామాల్లో స్వచ్ఛ పథంను నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ గిరి భీమరాజు, టిడిపి మండల అధ్యక్షుడు పెద్దిరాజు, జనసేన పార్టీ భీమడోలు మండల అధ్యక్షుడు మదన్, బిజెపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ పటేల్, పొలసాని పల్లి పంచాయితీ కార్యదర్శి జయరామ రాజు, గ్రామ పంచాయితీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గోన్నారు

# శిబిరాల నిర్వహణకు నిధులేవి ?

**ఏలూరు మే 21 పెన్‌పవర్ :** వేసవి సెలవుల్లో చిన్నారులకు విజ్ఞానంతోపాటు వినోదం అందించేలా, వారిలో సృజనకు పదును పెట్టేలా అన్ని గ్రంథాలయాల్లో శిభిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశించింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా నిర్వహణ కనీస నిధులు మంజూరు చేయకపోవడంతో శిభిరాలు మొక్కుబడిగా సాగే పరిస్థితికి చేరాయి. 2024 వరకు ఏటా కాస్తో.. కూస్తో నిధులిచ్చిన గ్రంథాలయ సంస్థ ..రెండేళ్లుగా చేతులేత్తేయడంతో వీటి నిర్వహణకు ఇబ్బందులు తప్పడంలేదు. ఏలూరు జిల్లాలో అన్ని మండలాల్లోని గ్రంథాలయాల్లో వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నారు. పెదపాడు, దెందులూరు, లింగపాలెం ఏలూరు గ్రేడ్-1 గ్రంథాలయాల్లో శిబిరానికి నిత్యం 30 మంది చిన్నారులు హాజరవుతున్నారు. గ్రేడ్ -2 గ్రంథాలయాల్లో తక్కువ మంది హాజరవుతున్నారు. శిబిరాలలో తాగునీరు తప్ప ఇతర సదుపాయాలు కల్పించే పరిస్థితి లేదు. చదరంగం, క్యారమ్స్, వంటి మానసిక వికాసానికి సంబందించిన తరగతులు, నైతిక విలువలు, చిత్రలేఖనం, సంగీతం వంటి తరగతులు నిర్వహించాల్సి ఉండగా ఎక్కువ చోట్ల కేవలం కథల పుస్తకాల పఠనంతో సరిపెడుతున్నారు. -దాతలే ఆధారం.. శిబిరాల నిర్వహణకు దాతలను ఆశ్రయించాలని ఉచిత సలహా ఇచ్చి సరిపెట్టడం గ్రంథాలయాల నిర్వాహకులకు ఇబ్బందిగా మారింది. బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాలకు, దాతలను ఆశ్రయించామని, ఇప్పుడు ఇప్పుడు మళ్లీ వారిని అడగలేమని వాపోతున్నారు. గ్రేడ్-1 గ్రంథాలయాలకు గతంలో రూ. 10 వేలుచ, ఆ తర్వాత వాటికి రూ. 8 వేలు, రూ. 6వేలు చొప్పున మంజూరు చేసేవారని, ఇప్పుడు సొమ్ములు లేక పోవడంతో శిభిరాలకు అతిధులకు పుష్పగుచ్చాలు ఇవ్వాల్సి వచ్చినా.. జేబులోంచి తీయాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్దేశం మంచిదే అయినా తగిన ప్రోత్సాహం లేకపోతే శిబిరాల నిర్వహణ మొక్కుబడిగా మారి పోయిందని చెబుతున్నారు. పంచాయితీల్లో ,మున్సిపాలిటీలలో గ్రంథాలయ శిస్తు బకాయిలను అందించినా ఇలాంటి ఇబ్బందులు తప్పుతాయని పేర్కోంటున్నారు .



# యువతకు నైపుణ్యాభివృద్ధి -- ఉపాధి లక్ష్యంగా జిల్లా స్కిల్ కమిటీ ఏర్పాటు

**15 శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిన కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 21 :**పోలవరం జిల్లాలో యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు జిల్లా స్థాయిలో జిల్లా స్కిల్ కమిటీ( డీఎస్సీ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ం జిల్లా మేజిస్ట్రేట్ కె. దినేష్ కుమార్ తెలిపారు. వివిధ 15 శాఖల సమన్వయంతో ఈ కమిటీ పనిచేస్తుందని గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కార్యక్రమాల ప్రణాళిక, అమలు, సమీక్ష, పర్యవేక్షణ కోసం కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించి పురోగతి, లక్ష్యాలు, సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి సభ్య కార్యదర్శిగా, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సహ సభ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. అలాగే డి ఆర్ డి ఏ ,జిల్లా పరిశ్రమల కేంద్రం, విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, కార్మిక శాఖ, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు, ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, కృషి విజ్ఞాన కేంద్రం తదితర శాఖల అధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. పరిశ్రమల ప్రతినిధులు, హెచ్ఆర్ నిపుణులు, శిక్షణ భాగస్వాములను కూడా చైర్మన్ నామినేట్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్కిల్ కమిటీ ద్వారా స్కిల్ ట్రైనింగ్‌లు, జాబ్ మేళాలు, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు, స్కిల్ హబ్ కార్యక్రమాలు, పీఎం విశ్వకర్మ, కౌశలం, విదేశీ ఉపాధి కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యువతకు అవసరమైన రంగాల వారీ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖలు "నైపుణ్యం" వేదిక ద్వారా అవసరమైన డేటా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల వివరాలను సమన్వయం చేయాలని సూచించారు. యువతకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# బాటసారుల దాహం తీర్చుతున్న ర్యాలి చలివేంద్రం





**సేవా భావానికి నిలువెత్తు నిదర్శనంగా ఎస్.వి. గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు**

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 21:**ర్యాలి గ్రామంలోని రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ సమీపంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న చలివేంద్రం మండుతున్న ఎండల్లో బాటసారులకు వరంగా మారింది. నిత్యం వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, కార్మికులు ఈ చలివేంద్రం వద్ద ఆగి చల్లని నీటితో దాహం తీర్చుకుంటూ నిర్వాహకులను అభినందిస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్.వి. గురుస్వామి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోంది. గ్రామస్థులు మాత్రమే కాకుండా రహదారి గుండా ప్రయాణించే బాటసారులు కూడా ఈ సేవను ప్రశంసిస్తున్నారు.

ఈ సందర్భంగా సామాజిక సేవకుడు మామిడిపల్లి పుణ్యమూర్తి మాట్లాడుతూ, "నడి వేసవిలో దాహంతో అలమటించే ప్రజలకు చల్లని నీరు అందించడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదు. వేలాది మంది దాహం తీర్చే అవకాశం రావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ వేసవి కాలం మొత్తం ప్రజలకు సేవ అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం" అని తెలిపారు.

అలాగే సేవా కార్యక్రమంలో పాల్గొన్న నరుకుల చంటి, బొచ్చుల వీరబాబు, రంగినేటి రాము, మద్దూరి భవాని శంకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండుతున్న ఎండల్లో చల్లని నీరు అందిస్తూ ప్రజల ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ర్యాలి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం అనేక మందికి ఉపశమనం కలిగిస్తోందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## రేఖపల్లిఎన్టీఆర్,జంక్షన్,వద్ద చలివేంద్రంఏర్పాటు



- **టిడిపిపార్టీ మండలనాయకులు కార్యకర్తలు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.మే.21:**రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే,మిర్యాల శిరీషదేవి,సూచనలమేరకు మండలంలోని రేఖపల్లి, ఎన్టీఆర్,జంక్షన్,వద్ద గురువారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులుఆధ్వర్యంలోచలివేంద్రాన్నిఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలోటిడిపి పార్టీఅధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్,మాజీ జడ్పీటీసీ ముత్యాలరామారావు, జీడిగుప్ప ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర్,రెడ్డి,టిడిపిపార్టీ సీనియర్ నాయకులు బీరక సూర్యప్రకాష్,రావు,జనసేన పార్టీ మండలఅధ్యక్షులు ములకాలసాయికృష్ణ,శ్రీధర్, పవన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు పులిసాహెబ్,టిడిపికార్య కర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఎస్సీ, ఎస్టీ హబ్ చైర్మన్ కు ఆంధ్రప్రదేశ్ దళిత ఎంటర్ప్రెన్యూర్స్ , ఎంపవర్మెంట్ అసోసియేషన్ వినతి పత్రం



**దళిత, గిరిజనుల ఆర్థిక అభివృద్ధి పట్ల టిడిపి , వైసిపి దొందు దొందే**

**బ్యాంకర్ల తీరు మారనంతవరకు**

**సదస్సులు నిరుపయోగమే**

**ఆంధ్రప్రదేశ్ దళిత ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 21:**దేశంలో, రాష్ట్రంలో దళిత ,గిరిజను ల పట్ల బ్యాంకర్ల ఆలోచన విధానంలో మార్పు రానంతవరకు ఎన్ని సదస్సులు నిర్వహించిన వారి ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదని ఆంధ్రప్రదేశ్ దళిత ఎంటర్ప్రెన్యూర్స్, ఎంపవర్మెంట్ , ఎంపవర్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగ కుమార్ అభిప్రాయపడ్డారు. స్థానికంగా మంజీర హోటల్ లో మినిస్ట్రీ ఆఫ్ ఎమ్మెస్ఎం ఈ కేంద్ర ప్రభుత్వం విభాగం ఆధ్వర్యంలో నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో నేషనల్ హబ్ చైర్మన్ ఎస్ సురేష్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ వర్గాలను సమాజంలో సమాన అవకాశాలు కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించిన బ్యాంకర్లు సహకరించడం లేదని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సైతం పథకాలు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ బడ్జెట్ కేటాయింపులును ఇతర పథకాలకు మళ్లిస్తూ దళిత గిరిజనులకు మొండి చేయి చూపిస్తున్నాయని వాపోయారు. గత వైసీపీ ప్రభుత్వం లోను నిధులు దారి మల్లాయని, కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలోనూ దళిత గిరిజన కార్పొరేషన్ల కు నిధులు కేటాయింపులు జరగలేదని అన్నారు.

బ్యాంకర్ల వద్దకు పూర్తి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తో వెళ్ళినప్పటికీ దళిత గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని రకరకాల రకరకాల వేధింపులకు గురిచేస్తున్నాయని వాపోయారు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ తయారు చేయడంలో నిబంధన మేరకు నిబంధన మేరకు ప్రభుత్వాలు నిబంధనలు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక జోక్యం చేసుకొని ప్రత్యేక దృష్టి చేసుకునే బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన విధంగా ఎందుకు ఒక పారిశ్రామికవేత్త తయారవుతాడని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రజల కంటి ఆరోగ్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి





- **తిరుపతిపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం**
- **ఎంపీపీ మక్కా సూర్యనారాయణ**

**అత్తిలి, పెన్ పవర్, మే 21:**నియోజకవర్గంలో కంటి వ్యాధులతో ఎవరు బాధపడకూడదు అని ఉద్దేశయంతో తణుకు శాసనసభ్యులు అరుమిల్లి రాధాకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని తిరుపతిపురం గ్రామ సచివాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అత్తిలి వైద్య అధికారి డా. కె. నాగరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. శిబిరంలో మొత్తం 114 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 59 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. అలాగే కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న వారికి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు కంటి నిపుణులు సత్యనారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మండలంలో ఎవరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యేకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పంపన గోపాలం, జనసేన నాయకులు సామన సత్యనారాయణ, బీజేపీ నాయకులు గూడపాటి పోతురాజు, ఠాగూర్, జి. మల్లేశ్వరరావు, ఎస్. నాగేశ్వరరావు, ఎన్. వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## గవరయ్యపేటలో అడ్డతీగల సీఐ ఎం.గజేంద్ర కుమార్ అవగాహన కార్యక్రమం..



**అడ్డతీగల పెన్ పవర్ మే 21** అడ్డతీగల మండలం గవరయ్యపేటలో గురువారం అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత సక్రమ మార్గంలో నడవాలని యువత పెడదారి పడితే కలిగే అనర్ధాలు గురించి యువతకు వివరించారు గంజాయి సారాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సిఐ తెలిపారు. గంజాయి పండించిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను పాటించాలని, వాహనదారులు హెల్మెట్ ధరించాలని వాహన పత్రాలను ప్రతి ఒక్క వాహనదారుడు కలిగి ఉండాలని సిఐ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్కరు ప్రవర్తించకూడదని అలా చేసిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## ఎమ్మెల్యే శిరీష దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్..



**అడ్డతీగల, పెన్ పవర్, మే 21;** అడ్డతీగల సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం. గజేంద్ర కుమార్ గురువారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి నీ గురువారం మర్యాదపూర్వకంగా రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డ గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల గురించి చర్చించినట్లు సమాచారం,సీఐగా బాధ్యతలు చేపట్టిన గజేంద్ర కుమార్ అమలాపురం క్రైమ్ నుంచి వచ్చినట్లు పోలీసువర్గాలుతెలిపాయి.

## వీరపాపనకుంటలో గ్రామసభ విజయవంతం

- **మండలతహశీల్దార్,సరస్వతి,రెవిన్యూ సిబ్బంది.**
- **వివిధ శాఖల సంబంధిత అధికారులు**



**వి.ఆర్.పురం పెన్.పవర్.మే.21:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వన్,మంత్,వన్ విలేజ్,ఫోర్ విజిట్స్,కార్యక్రమంలో భాగంగామండలంలోని వీరపాపినకుంట గ్రామంలో మూడవ గురువారం గ్రామసభను తహశీల్దార్ వై. సరస్వతి,రెవిన్యూ సిబ్బంది.ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండలతహశీల్దార్,సరస్వతి మాట్లాడుతూ మే నెల మొదటి గురువారం (07-05-2026)గ్రామసభ నిర్వహించి,గ్రామ ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.అనంతరం రెండవ గురువారం(14-05-2026) ఆయా సమస్యలపై విచారణ చేపట్టి పరిష్కార చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఇక మూడవ గురువారం (21-05-2026)నాటికి వచ్చిన దరఖాస్తులలో కొన్ని సమ స్యలను పరిష్కరించినట్లు తెలిపారు.మిగిలిన సమస్య లను నాలుగవ గురువారం(28-05-2026)లోపు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పరిష్కరించిన,సమస్యలు ఎల్.ఆర్.డి.బి ధ్రువపత్రాల జారీఎఫ్.ఎం.సి ధ్రువపత్రాల జారీ త్రాగునీటి సరఫరా కోసం విద్యుత్తు మోటార్ మరమ్మత్తు త్రాగునీటి సరఫరా కోసంకొత్త పథకంమంజూరు విద్యుత్తు స్తంభాలమంజూరు కు నమోదు ప్రక్రియ పూర్తి చేశారు.ఈ గ్రామసభలో తహ శీల్దార్ వై. సరస్వతి,మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు అధికారి మల్లిక,వెలుగు సహాయ ప్రాజెక్టు మేనేజర్ స్వామి,గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ ఇంజనీర్,ఎం.సాయిరాం,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,ఎం. రామకృష్ణ,అటవీ శాఖ అధికారులు,డి.ఆర్.ఓ,ఎఫ్.బి.ఓ, విద్యుత్తు శాఖ లైన్ ఇన్స్పెక్టర్ కె.బాపు,ఆరోగ్య శాఖ సిబ్బంది,సచివాలయ సిబ్బంది.రెవిన్యూ సిబ్బంది.వివిధ శాఖల అధికారులు తదితరులుపాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

